# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 28 ఆగష్టు 2023 | 8 పేజీలు


## సివిల్ సర్వీస్ అధికారులతో క్షేత్రస్థాయి అధ్యయనం



అధికారులతో కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2లో...

**జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**


*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*
ప్లాగ్ షిప్ స్కీమ్‌పై ఫీల్డ్ స్టడీ, రీసెర్చ్ ప్రోగ్రాంపై ట్రైనీ అధికారులు గ్రామల సందర్శన ఈనెల 27వ తేది నుంచి వచ్చేనెల సెప్టెంబర్ 3వరకు సివిల్ సర్వీస్ అధికారుల క్షేత్రస్థాయి అధ్యయనం, పరిశోధన సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ట్రైనీ అధికారులకు, జిల్లా...

# పంటల్లో బాగు...... ఆయిల్ పామ్ సాగు

- తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం
- రైతులకు ఆయిపామ్ మొక్కలు అందించేందుకు సిద్ధం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*
దేశంలో వంట నూనెల వినియోగం ఎక్కువ. ఇందుకు విదేశాల నుంచి పామాయిల్ గింజలను దిగుమతి చేసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయిల్ పామ్ సాగుతో విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థిక అభివృద్ధి సాధించాయి. అదేవిధంగా తెలంగాణ రైతులు కూడా లాభపడాలని....





వివరాలు 2లో..



2లో...

# ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

*కడెం, ప్రభాతవార్త :*
ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ తమ విలువైన ఓటును సద్వినియోగంచేసుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ కిశోర్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ కిశోర్ కుమార్ కడెం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండి ఉండి ఓటు హక్కు లేని వారు వెంటనే ఆయా గ్రామాల్లో ఉన్న బీఎల్‌వోల వద్ద ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే రానున్న ఎన్నికలలో ప్రతీ ఒటరు తమ విలువైన ఓటును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పకీర్‌నాయక్, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# మొబైల్స్ నుంచి పిల్లల్ని... రక్షించండి

స్వీయ నియంత్రణ లేకుంటే ముప్పు తప్పదట



- తల్లితండ్రులకు విద్యాసంస్థల హెచ్చరిక
- పెద్దలు కూడా అలవాట్లు మానాలంటున్న నిపుణులు

2లో...

*మంచిర్యాల-ప్రభాతవార్త*
కుటుంబాల్లోని సభ్యులందరూ, హోటళ్ళు రెస్టారెంట్లలో మనకు కనిపించే వారూ రోడ్డుమీది పాదా చారులూ చివరికి ఆటోల్లో ప్రయాణించే దినసరి కూలీలూ ఇలా ప్రతీ ఒక్కరూ ఒంటరిగా ఉన్నా లేదా సమూహం లోనైనా మొబైల్ ఫోన్‌కి అంకితమైపోవడం నిత్యకృత్యం. అవసరార్థమో.,అనవసర కార్యమో, ఏదైనాగానీ సమాజాన్ని ఈ జాడ్యం పీడిస్తున్నది. ఇది సరికాదని తెలిసినా, పద్ధతి మార్చుకుని ఈరోజునుంచీ దీన్ని వదిలేద్దామని మనసులోనే ప్రతిజ్ఞలు చేసుకున్నా, ఎవరివల్లా కావడంలేదనేది కూడా అందరిదీ స్వీయానుభవమే. ఇంక ఈ భూతాన్నుంచి బయటపడలేమనే ఆందోళన కూడా కలుగుతున్నది. ఎవరో కొందరు మాత్రం సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా హాయిగా జీవిస్తున్నవారూ లేకపోలేదు.,కాకపోతే చాలా తక్కువమంది ఉంటారు. నానాటికీ ఈ సమస్య తీవ్రతర మవు తున్నది. భారత దేశ జనాభాలో 1.10 బిలియన్ మొబైల్ వినియోగదా రులున్నారని, ఇది 77శాతానికి పైగా నమోదయిందంటూ, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలను చూస్తే, ఇది సాంకేతిక విప్లవమా లేక సమస్యల వలయమా అనే.....



# రక్త మోడుతున్న రహదారులు

- గంట వ్యవధిలోనే రెండు ఘోర ప్రమాదాలు
- నిర్మల్ జిల్లాలో వేరువేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మృతి...

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*
నిర్మల్ జిల్లాలో గంట వ్యవధిలోనే రెండు చోట్ల ఘోర రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. మామడ మండంలోని బురుగుపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై కూలీలు మరమ్మత్తు పనులు చేస్తుండగా లారీ అతి వేగంగా వచ్చి కార్మికులపైకి దూసు కెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడగా.. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది...







వివరాలు 2లో..

# పంటల్లో బాగు ఆయిల్ పామ్ సాగు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

**మొదటి పేజి తరువాయి :** దేశంలో వంట నూనెల వినియోగం ఎక్కువ. ఇందుకు విదేశాల నుంచి పామాయిల్ గింజలను దిగుమతి చేసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయిల్ పామ్ సాగుతో విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థిక అభివృద్ధి సాధించాయి. అదేవిధంగా తెలంగాణ రైతులు కూడా లాభపడాలని సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్‌సాగును ప్రోత్సహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 1600 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగు కొనసాగుతోంది. మరికొన్ని రోజులు 1500 ఎకరాలలో కూడా రెడీ ఉన్నట్లు తెలుస్తోంది. రైతులు కూడా ఆయిల్ పామ్‌పై అవగాహన చేసుకొని పంట వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులకు రాయితీపై మొక్కలు అందించేందుకు వీలుగా తలమడుగు మండలంలోని బరంపూర్ సమీపంలోని నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఆయిల్ ఫామ్ పంట వేసుకొని మూడు సంవత్సరాలు వేరే ఇతర పంటలను కూడా వేసుకొని రైతులు లబ్ధిపొందే అవకాశాలున్నాయి. ఆయిల్ పామ్ ఒక్కసారి పంట చేతకొచ్చాక అధిక లాభంలో రైతులు పడతారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీనిని సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. ప్రభుత్వం రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు మొక్కల కోసం బిందు సేద్యం పరికరాలు రాయితీపై అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని 18 మండలాలలో సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే వేలాది సంఖ్యలో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసు కుంటు న్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే పంట కావడంతో రైతులు కూడా ఈ పంట వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులకు మొక్కలు రాయితీపై అందించడంతో పాటు బిందు సేద్యం పరికరాలను కూడా రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో మొక్క ధర రూపాయలు 117 కాగా రైతులకు రూ.84 రాయితీ పోను రైతు వాటాగా రూ. 33 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటు న్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను గతంలో విదేశాల నుంచి తెప్పించేవాళ్లు ఈఏడాది రాష్ట్రం మొత్తంలో సాగు విస్తరణ భారీగా పెంచాలని నిర్ణయించేకోవడంతో స్థానికంగా మొక్కలు తయారు చేశారు. తలమడుగు మండలంలో బరంపూర్ గ్రామం వద్ద నర్సరీని ఏర్పాటు చేసి రైతులకు మొక్కలను అందుబాటులో ఉంచుతున్నారు.

**తక్కువ నీటి వినియోగంతో...**

ఆయిల్ పామ్ తోటలకు నీరు బాగానే అవసరం. వేసవిలోనూ నీరందించే బోరు బావుల కింద సాగు చేయడం మేలు. అయితే ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో 3-4 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు. ఎకరానికి 50 నుంచి 57 మొక్కలు సమాంతరం త్రిభుజాకార పద్ధతిలో నాటుకోవాలి.

**ఆయిల్ పామ్ తోటలతో ప్రయోజనాలు...**

ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత నాలుగో ఏడాది నుంచి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ఆదాయం పొందవచ్చు. ఈ మొక్కల పెరిగే వరకు మొదటి మూడేళ్లు అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. ఈతోటకు తెగుళ్లు, చీడపీడల బెడద తక్కువ. ప్రకృతి వైపరీత్యాలను సైతం ఈ మొక్కలు సమర్థంగా తట్టుకుంటాయి. అలాగే అడవి పందులు, దొంగల బెడద ఉండదు.

# మొబైల్స్ నుంచి పిల్లల్ని రక్షించండి

**మంచిర్యాల-ప్రభాతవార్త**

**మొదటి పేజి తరువాయి :** ఉంటారు. నానాటికీ ఈ సమస్య తీవ్రతర మవుతున్నది. భారత దేశ జనాభాలో 1.10 బిలియన్ మొబైల్ వినియోగ దారులు న్నారని, ఇది 77శాతానికి పైగా నమోద యిందంటూ, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలను చూస్తే, ఇది సాంకేతిక విప్లవమా లేక సమస్యల వలయమా అనే ఆందోళన కలుగు తున్నది. వృద్ధులు మొదలు కుని పసి పిల్లల దాకా ఈ విషవల యంలో కూరుకుని అల్లాడు తున్నారు. మానసిక-శారీరక రుగ్మతలకు బలైపోతున్నారు. ఇదంతా మనందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో అనేక విద్యాసంస్థలు తలి తండ్రులను హెచ్చరిస్తూ సూచనలు ఇస్తు న్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల ఉపాధ్యా యులు, అధ్యాపకులు మొబైల్స్ వాడ కానికి సంబంధించి, పిల్లలను దూరంగా ఉంచా లని కోరు తున్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ వారి చేతికి ఫోన్‌లు ఇవ్వ కూడదని, అసలు అందు బాటులో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యాజ మాన్యాలు పెద్దఎత్తున తలితండ్రులను అప్రమత్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభాతవార్త ఇదే అంశానికి సంబం ధించిన వ్యాసాన్ని అందిస్తూ తద్వారా ఎంతో కొంత మార్పు వస్తుందనే ఆశతో ఈరంగంలోని నిపుణుల పరిశోధనాంశాలను పొందుపరచడం జరుగుతున్నది.

**మొబైల్ ఫోన్‌లతో ఐదు ప్రధాన నష్టాలు :**

ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అనేకమంది నిపుణులు సెల్‌ఫోన్ వాడకం ద్వారా ఎదురయ్యే ఐదు రకాల ప్రధాన సమస్యలను అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా చిన్నారులకు అరిష్టాన్ని తెచ్చిపెడు తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో మొదటిది మెదడు సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయట. వీడియోగేమ్స్, ఫోన్‌కాల్స్, మెసేజెస్ కి పిల్లలు కూడా అలవాటు పడిపోయినట్లు వారు తమ పరిశోధనలో వెల్లడించారు. దీనివల్ల ఎలక్ట్రోమాగ్నటిక్ రేడి యేషన్ ప్రభావం పిల్లల సున్నితమైన మెదడు మీద పెనుప్రభావం చూపించి, నరాల వ్యవస్థను దెబ్బ తీస్తుందని చెప్పారు. మొబైల్‌ని ఇలా ఒక్క నిముష ం పాటు వాడితే, అది గంటకు పైగా చిన్నారుల నాడీవ్యవస్థకు చేటు తెస్తుందని అంటున్నారు. తద్వారా వారి విద్యాసంబంధ అంశా లన్నీ దారి తప్పుతాయని వివరించారు. ప్రతీ దానికీ నెట్ మీద ఆధారపడి ఆ సమా చారాన్ని తమ నిత్యవిద్యావిధానానికి జోడించు కుంటూ మనుగడ సాగే అలవాటు మితిమీరి., విద్యార్థుల విద్యా ప్రమాణాలు కూడా దిగజారి పోతాయని తమ అధ్యయనంలో తెలిసిందంటూ ఆ నిపుణులు పేర్కొనడం నిజంగా ఆందో ళనకరమే. ప్రధానంగా ఏకాగ్రత పోతున్నదట. దీంతో చదువులపట్ల ఆసక్తిని కోల్పో వడాన్ని ఆ స్టడీలో గ్రహించారట. తీవ్రమైన నీరసం, కళ్ళు అలసిపోయి షార్ట్‌సైట్(చత్వారం) రావడం, అంతే కాకుండా సంతోష లేదా దు:ఖ సమయాల్లో రిలీక్స్ కోసం మొబైల్‌ఫోన్‌ని ఆశ్రయించే దురలవాటుకి బానిసైపోతున్నారని వారు మరో ఆసక్తికర అంశాన్ని వెల్లడించారు. ప్రతీ చిన్న విషయానికీ చిరాకుపడిపోవడం, మానసిక ప్రశాంతతను కోల్పోతూ, ఎక్కువ సమయం ఒంటరిగా గడపడానికే ఇష్టపడటం వంటి విపరీత ప్రవర్తనలు పెరిగిపోవడం దీన్ని"నోమోఫోబియా" రుగ్మతగా వైద్యులు వర్గీకరించారు.

# రక్త మోడుతున్న రహదారులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లాలో గంట వ్యవధిలోనే రెండు చోట్ల ఘోర రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. మామడ మండంలోని బురుగుపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై కూలీలు మరమ్మత్తు పనులు చేస్తుండగా లారీ అతి వేగంగా వచ్చి కార్మికులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడగా.. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

**-చిట్యాల్ బ్రిడ్జి పై ఐచర్ వ్యాన్, లారీ ఢీ ఒక్కరు మృతి...**

నిర్మల్ మండలంలోని చిట్యాల బ్రిడ్జి పై ఎదురెదురుగా వస్తున్న ఐచర్ వ్యాన్, లారీ



ఢీకొట్టుకోవడంతో క్లీనర్ క్యాబిన్‌లో ఇరుక్కొన్నాడు. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ తీవ్రంగా గాయ పడ్డాడు, స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ క్లీనర్ మరణించాడు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాలకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన కూలీలు బోథ్ మండలం చించోలి గ్రామానికి చెందిన కొమురం రాజేంద్ర ప్రసాద్, నేరేడు గొండ మండలం బంధం గ్రామానికి చెందిన లాలుసింగ్, లారీ క్లీనర్ ఖాసిం పీరా-అనంతపూర్ జిల్లా వాసీగా గుర్తించారు. ఈ ప్రమాదాలకు కారణం అధిక వేగమేనని చెప్పుకోవచ్చు. అధిక వేగం అతనయంత ప్రమాదకరమని మనం గమనిస్తూనే ఉంటాం అయినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కనిపించం లేదు. అందుకే ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## సివిల్ సర్వీస్ అధికారులతో క్షేత్రస్థాయి అధ్యయనం

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



**మొదటి పేజి తరువాయి :**ప్లాగ్ షిప్ స్కీమ్‌పై ఫీల్డ్ స్టడీ, రీసెర్చ్ ప్రోగ్రాంపై ట్రైనీ అధికారులు గ్రామల సందర్శన ఈనెల 27వ తేది నుంచి వచ్చేనెల సెప్టెంబర్ 3వరకు సివిల్ సర్వీస్ అధికారుల క్షేత్రస్థాయి అధ్యయనం, పరిశోధన సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ట్రైనీ అధికారులకు, జిల్లా అధికారులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెంబి, గోండుగూడ గ్రామాలలో క్షేత్రస్థాయి అధ్యయనం, పరిశోధనలో భాగంగా 14 మంది సివిల్ సర్వీస్ అధికారులు నేటి నుంచి సెప్టెంబర్ 3 వరకు 2 బృంధాలుగా జిల్లాలో పర్యటిస్తారని, సివిల్ సర్వీస్ అధికారులు జిల్లాలోని గ్రామీణ ప్రజల జీవన విధానం, గిరిజన సంస్కృతి, ఆచార పద్ధతులు, తదితర వాటిపై ఫీల్డ్ స్టడీ చేయనున్నారని తెలిపారు. జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ ప్రాంతాలలో పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన పనులు పరిసరాల పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలు, మిషన్ భగీరథ, వ్యవసాయ, విద్యా, వైద్యం, సంక్షేమ పథకాల అమలు, తదితరవాటిపై ఆయాశాఖల అధికారులు వివరించారు. అనంతరం పెంబి, గోండుగూడ గ్రామాల సందర్శనకు ట్రైనీ అధికారులు వెళ్లడం జరిగింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**కడెం, ప్రభాతవార్త :**



**మొదటి పేజి తరువాయి :**ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ తమ విలువైన ఓటును సద్వినియోగంచేసుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ కిశోర్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ కిశోర్ కుమార్ కడెం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండి ఉండి ఓటు హక్కు లేని వారు వెంటనే ఆయా గ్రామాల్లో ఉన్న బీఎల్‌వోల వద్ద ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే రానున్న ఎన్నికలలో ప్రతీ ఒటరు తమ విలువైన ఓటును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పకీర్‌నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డీఓ

**సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి) మండలంలోని పోలీంగన బూత్‌లను ఆదివారం రోజున ఆర్డీఓ రాజేశ్వర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారిగా ఓటర్ లిస్టులో ఓటర్ల నమోదును బీఎల్‌ఓ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ లలిత, ఆర్ఐలు ముబిన్ హైమత్, జుగాడి రావు, బిఎల్‌ఓలు వార్డ్ సభ్యులు ఇఫాత్ హుస్సేన్, పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్లమెంటరీ ఇంచార్జి, ఏఐసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని షేక్ సాహెబ్ పేట్ కాలనీకి చెందిన సోహయిల్ ఆధ్వర్యంలో 150 మంది ముస్లిం మైనార్టీ యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చి



అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. నిర్మల్ పట్టణంలో హజ్‌హౌజ్, షాదీఖానా, కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని చెప్పిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముస్లింలను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. ముస్లిం లందరూ సత్తాచాటి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, నాయకులు అల్లూరి మల్లారెడ్డి, అర్జుమన్ అలీ, ఖీజర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త


## ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*





ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్లమెంటరీ ఇంచార్జి, ఏఐసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని షేక్ సాహెబ్ పేట్ కాలనీకి చెందిన సోహయిల్ ఆధ్వర్యంలో 150 మంది ముస్లిం మైనార్టీ యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. నిర్మల్ పట్టణంలో హజ్‌హౌజ్, షాదీఖానా, కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని చెప్పిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముస్లింలను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. ముస్లింలందరూ సత్తాచాటి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, నాయకులు అల్లూరి మల్లారెడ్డి, అర్జుమన్ అలీ, ఖీజర్ తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

### - సర్పంచ్ లక్ష్మి లచ్చన్న

*కడెం, ప్రభాతవార్త :*



కడెం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో శెట్‌పల్లి నారాయణకు మంజూరైన 32 వేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర్పంచ్ కొప్పుల లక్ష్మి లచ్చన్న చేతుల మీదుగా ఆదివారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్న సీఎం కేసీఆర్ సర్కాను మళ్లీ గెలిపిద్దాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతీ గ్రామానికి ప్రతీ ఇంటింటికి చేరుతున్నాయని, కావున కేసీఆర్ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు, కార్యకర్తలకు వివరించి రాబోయే ఎలక్షన్ నందు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ గెలుపుకు ప్రతీ ఒక్క కార్యకర్త కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు బి.రవి, మాజీ గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు ఎమ్.సత్తన్న, కార్యకర్తలు పి.భూమన్న, ఎ.గంగన్న, ఆర్.శ్రీను, కె.శ్రీను, బి.భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*కడెం, ప్రభాతవార్త :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 29వ తేదిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జాతీయ కమిటి పిలుపులో భాగంగా ఈనెల 29 తేదిన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాకు అన్నివర్గాల కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిలేని చిన్న రాజన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్‌ను సన్మానించిన నాయకులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



బీఆర్‌ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థిగా భుక్యా జాన్సన్ నాయక్‌కి పార్టీ టికెట్ ఇచ్చిన సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పలువురు యువకులు తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకుని ఖానాపూర్‌కి రావడం జరిగింది. ఆదివారం రోజున యువకులు తిరుపతి ప్రసాదాన్ని జాన్సన్ నాయక్‌కి అందించి శాలువతో సన్మానించారు. జాన్సన్ నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని యువకులు హామీనిచ్చారు. జాన్సన్ నాయక్ స్పందిస్తూ ప్రతీ నాయకున్ని, కార్యకర్తను గుండెల్లో పెట్టుకు చూసుకుంటామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఇందులో మాజీ ఉప సర్పంచ్ కొడిమెల వీరేష్, వెంకటేష్, శేఖర్, గంగన్న, రమేష్, శ్రీను, రాజేశ్వర్, గంగారాం, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య పనులు పరిశీలించిన ఎంపిడివో

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పారిశుద్య పనులను ఎంపిడివో సురేష్‌బాబు ఆదివారం పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా వివిధ కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్, సోడియం క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారకు. రోడ్డు శుభ్రం చేయడంతోపాటు మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలుచేపట్టారు. ఇందులో హెల్త్ సూపర్‌వైజర్ దత్తురాం, సిబ్బంది గడ్డం సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు ఆదివారం రోజున తిలకించారు. ప్రధాని నరేంద్రమోడీ 104వ మన్‌కీ బాత్ కార్యక్రమం ఆదివారం కొనసాడం జరిగింది. ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని సీఎంరావు ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహారాష్ట్ర ఎమ్మెల్యే తుషార్ రాథోడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు హరినాయక్ ఆజ్మీర పాల్గొన్నారు. అనంతరం మండల సమావేశం నిర్వహించారు. హరి నాయక్ ఆజ్మీర మాట్లాడుతూ పార్టీలో వర్గాలు సృష్టించకుండా ప్రతీ ఒక్కరూ బీజేప కార్యకర్తలు పనిచేయాలని ఎవరికి అవకాశం వచ్చిన నేను కార్యకర్తలా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, కడెం మండల అధ్యక్షులు ధర్మాజీ కిష్టయ్య, జన్నారం మండల అధ్యక్షులు గోలిచంద్, పెంబి మండల అధ్యక్షులు తులాల సదాశివ్, పెంబి జడ్పిటిసి జానకీ రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో మహాబైక్ ర్యాలీ

*కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహాబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహారాష్ట్రలోని చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా పాల్గొని ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ పట్టణంలోని సర్‌సిల్క్ చౌరస్తా నుండి మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా ప్రధాన



వీదుల గుండా బయల్దేరి పెట్రోల్ పంప్ మీదుగా భారతీయ జనతా పార్టీ ఆఫీసు వరకు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సిర్పూర్ నియోజక వర్గంలో స్థాపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గంలో నువ్వు చేసిన అభివృద్ధి చూపించు



మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పీసీసీ మెంబర్ నూకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని అనడం సిగ్గుచేటు అని ఓటమి భయము తోటే బాల్క సుమన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని 100 కేసులు 100 కోట్లు అనే నినాదంతో చెన్నూర్‌లో అధికారం చేజిక్కించుకున్న నీవు ఇప్పుడు 100 కోట్లు ఎవరి దగ్గర ఉన్నాయని ప్రశ్నించారు చెన్నూర్ నియోజక వర్గంలో ఉన్న జాతీ సంపదను కొల్లగొట్ట డానికి నీవు ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేశావని చెన్నూర్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా ఏ విధంగా నడుస్తుందో ప్రజలు గమనిస్తు న్నారని అన్నారు. చెన్నూర్ నియోజక వర్గంలో నువ్వు సంపాదించిన భూములు ఆస్తులు మొత్తం సాక్షాలతో ప్రజల ముందు ఉంచుతామని ఎలక్షన్ ముందు మందమర్రిలో మున్సిపాలిటీ ఎలక్షన్ నిర్వహిస్తామన్న బాల్క సుమన్ మందమర్రిలో మున్సిపల్ ఎలక్షన్ ఏమయ్యాయి. మందమర్రి పట్టణంలో మీ కార్యకర్తలు చేస్తున్న అన్యాయాలు దోపిడిలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సింగరేణి క్వార్టర్ల కూల్చివేతలు నీకు కనిపిస్తలేవా? ప్రశ్నించే వారిపైనే అక్రమ కేసులు బనాయించడం బెదిరించడం ఇలా ఎన్ని రోజులు రామకృష్ణాపూర్ ఏరియాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఇంకా ఎన్ని సంవత్సరాలు జరుగుతుంది. అక్కడ భూమి కోల్పోయిన రైతుల పరిస్థితి ఏమిటి అదేవిధంగా చెన్నూర్ నియోజకవర్గం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు రాని నీవు ఇప్పుడు చుట్టం చూపుగా వచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని చెప్పడం సిగ్గుచేటని నియోజకవర్గ అభివృద్ధి అంటే రోడ్లు వెడల్పు చేయడం, వీధి దీపాలు పెట్టడం కాదని ఇక్కడున్న ప్రజలు కడుపుకి ఇంత అన్నం తినే విధంగా ఉద్యోగాల కల్పన ఏర్పాటు చేయడమని మందమర్రిలో తోళ్ల పరిశ్రమ ఎటు పోయిందని మేము అడుగుతున్నాం. కొత్త బొగ్గు గనులను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పిన నీవు కొత్త బొగ్గు గనులు ఏవి రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారి ఓటుతో నీకు సరైన సమాధానం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పీసీసీ మెంబర్ నూకల రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేంద్ర గౌడ్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, గందె రామచందర్, నీలయ్య, జైపూర్ మండల అధ్యక్షుడు ఎండి ఫయాజ్, ఎన్ శ్రీను, గడ్డం రజిని, ఎండి జమీల్, మంద భాస్కర్, మంత్ రవి, మరాఠీ శంకర్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచులు

జన్నారం, ప్రభాతవార్త



తెలంగాణకు హరితహారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా పోనకల్ తిమ్మాపూర్ గ్రామాలలో సర్పంచులు జక్కు భూమేష్, జాడి గంగాధర్, ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్ రావులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేటీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం దాదాపు కోటి మొక్కలు నాటి హరిత తెలంగాణగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ రాణి, ఎంపీవో రమేష్, ఏపీవో రవీందర్, కోఆప్షన్ సభ్యులు లెక్కల మల్లయ్య, రాగుల శంకర్ జాజల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీలోకి యువత, మహిళలు చేరిక

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి దీపక్ నగర్ 16వ వార్డులో ఆదివారం రోజున బహుజన సమాజ్ పార్టీలోకి భారీ సంఖ్యలో మహిళలు యువకులు పార్టీలో చేరారు. పట్టణ అధ్యక్షుడు చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్ హాజరై పార్టీలోకి మహిళలను యువకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి 16వ వార్డు కమిటీ మహిళా కమిటీలు వేసి వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగపిండి రమేష్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ గురించి వారికి అవగామన కల్పించి వార్డు సమస్యల గురించి తెలుసుకున్నారు. రాన్నున రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్తానని ప్రజా సమస్యలపై దృష్టిసారించి సమస్యలపై పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ మెంబర్స్ చేలకల శ్రీకాంత్, అధ్యక్షులు ఆరె అన్వేష్, ఉపాధ్యక్షులు చిలుముల రాహుల్, ప్రధాన కార్యదర్శి నూనె రవితేజ, కార్యదర్శి శనిగారపు శివ, ట్రెజరర్ , నియోజకవర్గ కార్యదర్శి ఆరె వరుణ్, సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్ చొప్పదండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద మహిళ ప్రసవం కొరకు ఆర్థిక సహాయం

**-దుర్గం పోషం చారిటబుల్ ద్వారా ట్రస్ట్ ద్వారా చేయూత**

**-5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్, వైస్ చైర్మన్ దుర్గం సుమలత**

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణానికి చెందిన సెగ్యం జ్యోత్స్న నిరుపేద మహిళా కరీంనగర్‌లో డెలివరీ ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం కోరగా మానవత్వంతో వెంటనే స్పందించిన దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్, వైస్ చైర్మన్ దుర్గం సుమలత 5వేల రూపాయల ఆర్థిక సమాయం అందించారు.

## చదరంగం ఆటతో విద్యార్థులతో మేధాశక్తిని పెంపొందించవచ్చు

**-జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

చదరంగం ఆటతో విద్యార్థులను మేధాశక్తిని పెంపొందించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ,మంచిర్యాల జిల్లా చెస్ అసోసియోషన్ ఆధ్వర్యంలో అర్జున చెస్ అకాడామీ వారు నిర్వహిస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ చెస్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా రాణించే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు చదరంగం ఆటను అలవర్చుకోవాలని, ఈ ఆట ద్వారా పిల్లలకు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిజ్జు, రాష్ట్ర చెస్ ఉపాధ్యక్షులు ఎం.డి సిరాజ్ ఉర్ రహమన్, ఉమ్మడి జిల్లా చైర్మన్ ఈగ కనకయ్య, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కోట సుధాకర్, కె.రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, పిఈటి.లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త



## పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

జన్నారం, ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రాలను శనివారం రోజు ఊట్నూర్ ఆర్డీవో జీవకర్ మండల తహసీల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త దరఖాస్తులను బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమోదించాలన్నారు. బీఎల్‌వోలు రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలని, ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ భానుచందర్ ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన లయన్స్ క్లబ్

జన్నారం, ప్రభాతవార్త




జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన గడ్డం రాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నరని తెలిసి ఆయనకు 11వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని లయన్స్ క్లబ్ జన్నారం వారు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి వెలగందుల సురేష్, క్లబ్ సభ్యులు జక్కు భూమేష్, విజయ్ కుమార్, సుధీర్ పాల్గొన్నారు.

## "వృక్ష రక్ష బంధన్" నిర్వహించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి**

మంచిర్యాల, ప్రభాతవార్త



పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ పర్యావరణ క్లబ్బులు కలిగిన జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా "వృక్ష రక్ష బంధన్" కార్యక్రమాన్ని ఈ నెల 29లోగా ఆయా పాఠశాలల గ్రీన్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పాఠశాలలోని చెట్టుకు రాఖీలు కట్టి చెట్లను రక్షించాలనే ఆలోచనను విద్యార్థుల్లో పెంపొందిచేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని, రాఖీలను ప్లాస్టిక్ రహిత పర్యావరణ మిత్ర పదార్థాలైన కాగితం, అట్ట, జనుపనార, బట్ట, ధాన్యాపు గింజలు లాంటి వాటితో నేలలో సులువుగా కలిసి పోయే సహజమైన పదార్థాలు ఉపయోగించి సందేశాత్మకంగా తయారు చేసేలా ప్రోత్సా హించాలని వివరాలకు గ్రీన్ కోర్ జిల్లా కో.ఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్ 9849254747ను సంప్రదించవచ్చును. జిల్లా విద్యాశాఖ అధికారి, మంచిర్యాల.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి కార్మెల్ హైస్కూల్ 1998/99 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు వాళ్ళ పదోతరగతి ముగించుకొని 25సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకను వారు చదివిన కార్మెల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి విద్యార్థిని, విద్యార్థులు హాజరై ఈ అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. వారే కాకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పిన దాదాపు 25 మంది టీచర్స్ కూడా ఈ కార్యక్రమానికి హాజరైనారు విద్యార్థిని, విద్యార్థులు వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు చదివిన స్కూలుకు 40 కుర్చీలను బహుమతిగా ఇవ్వడం జరిగింది.

# దోమ తెరలు,టార్చ్‌లైట్లను వినియోగించుకోవాలి

**... కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు**

**... కోలాంగూడలో 25 నిరుపేద కుటుంబాలకు**

**దోమ తెరలు, టార్చ్‌లైట్ల అందజేత**

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు చేయూతనందించారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని కోలాంగూడ గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని 25 నిరుపేద కుటుంబాలకు కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, రూరల్ ఎస్ సోనియా దోమ తెరలు, టార్చ్‌లైట్లను అంద జేశారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మారుమూల గ్రామమైన కోలాంగూడ గ్రామంలోని 25 కుటుంబా లకు దోమ తెరలు, టార్చ్‌లైట్లు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు అందించిన దోమ తెరలు, టార్చ్‌లైట్లను వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని అన్నారు.



పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్థులు గుడుంబా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమతా సొసైటి ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్లకు ఆత్మీయ సన్మానం

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

సమతాసొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉపాధ్యాయులు రౌతు శుభాకర్ కిరణ్ బీబి దంపతుల కుమార్తె రౌతు హిమని, ల్యాబ్ టెక్నిషియన్ డోంగ్రి మల్లయ్య నిర్మల దంపతుల కుమారుడు డోంగ్రి నేహిత్, డిగ్రీ కళాశాల లెక్చరర్ ముంజం రాజేశ్వర్ సరోజ దంపతుల కుమారుడు నీల్ ఆర్మన్‌లు ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో వివిధ కళాశాలల్లో సీటు సాధించిన సందర్భంగా వారికి ఆత్మయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సమతా సొసైటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన వైద్య వృత్తిలో స్థిరపడి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సొసె టి అధ్యక్షులు దుర్గం మోహన్, ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్, సభ్యులు



దుర్గం జనార్ధన్, తిరుపతి, విస్తారు, గజానన్, జయదేవ్ అబ్రహం, రాంచందర్, భగవాన్, దేవాజి, రవికుమార్, సదాశివ్, కేశవ్, కౌన్సిలర్ డోంగ్రి సునిల్, మహిళా సభ్యులు సుమిత్ర బాయి, సంధ్య, సుజాత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో మహాబైక్ ర్యాలీ

*కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహాబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహా రాష్ట్రలోని చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా పాల్గొని ప్రారం భించారు. ఈ యొక్క ర్యాలీ పట్టణంలోని సర్‌సిల్క్ చౌరస్తా నుండి మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా ప్రధాన వీదుల గుండా బయల్దేరి పెట్రోల్ పంప్ మీదుగా భారతీయ జనతా పార్టీ ఆఫీసు వరకు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సిర్పూర్ నియోజకవర్గంలో స్థాపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాదన మండలంలోని చిరకుంట గ్రామంలో డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌కు సంబంధించిన గోడ ప్రతులను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై జరిగే ప్రమాదాల నుండి అత్యవర సేవలు పొందడానికి డాడీస్ రోడ్డ వాహన యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. డీడీస్ రోడ్ డెకల్ వెహికల్ సేప్టి క్యూ ఆర్ కేవలం 599 జీవితకాలం వాలిడిటి పొందవచ్చున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే యాప్ స్కాన్‌చ ఏస్తే కుటుంబ సభ్యులకు సమాచారం వెళ్లిపోతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ సంస్థ ఆసిఫాబాద్ నిర్వాహకులు మడావి సతీష్, డిస్టిబ్యూటర్స్ లక్ష్మణ్, నగేష్, వెంకటేష్, కాంతారావు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎంపీపీ భూమి పూజ

**జైనూర్ , ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల గ్రామీణ పల్లెలో మౌలిక సదుపాయాల కల్పనకు ఆదివారం ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. మండలంలోని జెండగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని లెండిజాల గ్రామలంఓ 3 లక్షల రూపాయల వ్యక్తంతో వంటషెడ్ నిర్మాణంతో పాటు రాయి సెంటర్ భవనం మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడెం లక్ష్మి నహరి , గ్రామ పటేల్ మెస్రం బాదిరావు, దేవారి మెస్రం పాలక్‌రావు, మెస్రం అంబాజిరావు, మెస్రం తానాజీ, అడ విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.






## పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డీఓ

*సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని పోలీంగన బూత్‌లను ఆదివారం రోజున ఆర్డీఓ రాజేశ్వర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారిగా ఓటర్ లిస్టులో ఓటర్ల నమోదును బీఎల్ఓ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ లలిత, ఆర్ఐలు ముబిన్ హైమత్, జుగాడి రావు, బిఎల్ఓలు వార్డ్ సభ్యులు ఇఫాత్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం వెళ్లే మార్గంలో శ్రావన్‌కుమార్ అనే వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను ఈనెల 7న పొగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా డిటెక్ట్ చేసి ఆదివారం ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో సదరు వ్యక్తికి ఎస్ఐ రమన్‌కుమార్ సెల్‌పోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసినట్లుయితే మొబైల్ ట్రాక్ అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయుటకు పోయిన మొబైల్‌లో ఉన్న సిబ్ నంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని మరియు ఆ మొబైల్ యొక్క ఐఎంఈఐ నంబర్ తీసుకొని దగ్గరలో ఉన్న మీసేవాకు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కబనర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు.

## కూలిన ఇల్లు... తప్పిన ప్రమాదం

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



ఆసిఫాబాద్ పట్టణంలోని కంటాకాలనీ ఎడ్ల పుల్లమ్మకు చెందిన ఇల్లు ఆదివారం ఒక్కసారిగా కుప్పకూలిఓయి నేలమట్టం అయింది. ఇంట్లో నివాసం ఉంటున్న పుల్లమ్మ ఆమె మనుమరావు హారికలు ఇంటి బయట పనులు చేస్తుండగా ఒక్కసారిగా పెంకుటిల్లు కూలి నెలమట్టమైంది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఒక వేళ వీరిద్దరూ ఇంట్లో ఉంటే ప్రాణ నష్టం సంభవించేంది. ఇల్లు పూర్తిగా నెలమట్టం కావడంతో ఇంట్లోని గృహపకరణాలు నిత్యవసర సరుకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. నిరుపేదలైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి మాజీ వార్డు సభ్యులు దూడల అశోక్ నిత్యవసరాల సరుకుల కోసం వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# నియోజక వర్గ అభివృద్ధే ఆయన ఏజెండా

**- ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రజాసేవలోకి**

**-పల్లె పల్లెలో దశరథ్‌కు జననీరాజనం**

**- బోథ్ టికెట్ దశరథ్‌కే..!**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



బీజేపీ పార్టీని బోథ్ నియోజక వర్గంలో తన భుజాలపై వేసుకొని ప్రజల్లోకి వెళ్తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అని పథకాలను ప్రజల ముందు ఉంచుతూ.. ఎవరికి ఏ ఆపద వచ్చినా వారి ఇంటి ముందు వాలిపోతున్నారు. ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలకు సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించుకుంటున్నారు ఆయనే సాకటి దశరథ్. ఇలాంటి నాయకుడికే టికెట్ ఇవ్వాలని బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అంటున్నారు. నియోజక వర్గ అభివృద్ధిని తన అభివృద్ధిగా ఏజెండాగా పెట్టుకొని హిందూ ధర్మాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ సాగుతున్నారు. బోథ్ మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం ధన్నూర్ గ్రామానికి చెందిన సాకటి దశరథ్ చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకొచ్చి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు. ఆ ఉద్యోగంలో



సైతం రైతులకు, ప్రజలకు ఎంతగానో సహాయం చేస్తూ అటూ వృత్తిలో ఇటూ సేవ కార్యక్రమాలు చేపట్టేవారు. గత కొన్ని సంవత్సరాల నుంచి సేవలందించినప్పటికీ నియో జక వర్గంలో ఇంకా ఎంతో మంది కష్టాలు పడుతున్నారని భావించారు దశరథ్. అయితే ఆయన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలేసి భారతీయ జనతా పార్టీలో చేరి నియోజకవర్గం ప్రజలకు సేవలందిస్తున్నారు. బోథ్ నియోజక వర్గంలో ఆదివాసీ గిరిజనులతో పాటు పేదరికంలో అలమటిస్తున్న ప్రజలకు తోడునీడగా నిలవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అడుగు జాడల్లో నడుస్తున్నారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తున్నారు. ఉద్యోగానికి రాజీనామా చేసినప్పటి నుంచి ప్రజాక్షేత్రంలో తిరుగుతూ ప్రజల కష్టా సుఖాలను తెలుసుకుంటున్నారు. కష్టం అని తెలిసిన వెంటనే నేనున్నానని ఆపదలో ఓ భగవంతునిలా ప్రత్యక్షమవుతున్నారు. నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణించినా ఆ కుటుంబానికి నేనున్నానని అండగా నిలుస్తూ చేయూత నందిస్తున్నారు. నియోజక వర్గంలో చాలా కుటుంబాలకు తన సొంత డబ్బులతో ఆర్థిక సాయం చేస్తూ గొప్ప సేవమూర్తుల నిలుస్తున్నారు. నియోజక వర్గ యువకులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుం డాలని ముఖ్యంగా ఆటలలో ప్రాధాన్యం ఇస్తూ అంతరిం చిపోతున్న కొన్ని ఆటలకు స్వయంగా లక్షలాది రూపాయలు ఆయన సొంత డబ్బులిస్తూ నియోజక వర్గంలో ఆటపోటీలను నిర్వహిస్తూ గెలుపొంది వారికి బహుమతులు అందజేస్తూ ప్రోత్స హిస్తున్నారు. ఆలయాలను సంరక్షించుకోవాలని ఆయనకు తోచిన సహాయాలు చేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుతున్నారు.మరో మూడు నెలల్లో జరగబోయే బోథ్ శాసన సభ ఎన్నికల రణక్షేత్రంలో అడుగిడబోతున్నట్లు తెలుస్తోంది. బోథ్ ఎన్నికల బరిలో దశరథ్ నిలవబోతు న్నందున ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే ప్రజా సేవకుడు వస్తున్నాడని అంటున్నారు. మా నాయకుడికే ఈ సారి బోథ్ బీజేపీ పార్టీ టికెట్ వరిస్తుందని బీజేపీ కార్యకర్తలు, ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చేస్తున్న పోరాటానికి మద్దతు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగిన మహాధర్నాకు తెలంగాణ లేబర్ పార్టీ మద్దతు పలికింది. ఈ మహాధర్నాకు తెలంగాణ లేబర్ పార్టీ అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాల్లో 20శాతం రిజర్వేషన్ కేటాయించాలని, తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి నెల పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్, దళిత బంధు, బిసి రుణాల్లో 20శాతం కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించేందుకు పదువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కుట్టు శిక్షణ అందించి మిషన్లు పంపిణీ చేయరా...??

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం నూకపల్లి న్యాక్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఇంత వరకు వారికి ఉచిత కుట్టు మిషన్ లు అందజేయ లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు శనిగరపు తిరుపతి ఆరోపించారు. న్యాక్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ లో ప్రత్యేకించి ఎస్సి, బిసి మహిళల కోసం ఉపాధి నిమిత్తం ఉచితంగా కుట్టు శిక్షణ ను అందించిన అధికారులు శిక్షణానంతరం వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా శిక్షణ పొందిన మహిళలకు కనీసం ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయలేదని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి శిక్షణ పొందిన దాదాపు 60 మంది మహిళలకు కుట్టు మిషన్లతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనాధ నాయి బ్రాహ్మణ పిల్లలకు రాష్ట్ర సంఘం దాతృత్వం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ కులస్తుడైన శ్రీరాముల సమ్మయ్యతో పాటు భార్య ఇటీవల మృతి చెందగా అనాథలుగా మారడంతో తమ మండల నాయి కులస్థులతో సమాచారం అందించకగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, రాష్ట్ర సలహదారు బాల సుందర్, రాష్ట్ర నాయకులు శ్రీరాముల రమేష్, మండల అధ్యక్షులు కార్తీక్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ తో పాటు తదితరులు ఆదివారం ఆ గ్రామానికి చేరుకుని అనాథ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 21,516 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.

## ఉచిత నరాల వైద్య శిభిరానికి స్పందన

సిరిసిల్ల టౌన్, ఆగస్ట్ 27, ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ కట్టమైసమ్మ దేవాలయంలో నిర్వహించిన ఉచిత నరాల వైద్య శిభిరానికి మంచి స్పందన లబించింది. ఆదివారం సిరి హస్పిటల్ ఆద్వర్యంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ సూర్యప్రకాష్ ఆద్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 మందిని ఉచితంగా పరీక్షలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌస్‌బాషా, కొండ ప్రతాప్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త



## నవోదయ దరఖాస్తు గడువు పెంపు

**-ప్రిన్సిపాల్ మంగతాయరు**

చొప్పదండి ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు గడువును మరోసారి పొడగించినట్లు నవోదయ ప్రిన్సిపాల్ పి. మంగతయారు తెలిపారు. ఈ మేరకు ఈనెల 31వ తేదిలోగా విద్యార్థులు ఆన్‌లైన్ తమ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని, ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నవోదయ ప్రవేశ పరీక్ష రాయించడానికి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. వివరాలకు 9490395216, 9966759402, 9030426686 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రక్తదానం చేసిన గుణశేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక యువకుడు ఒక యువతికి అత్యవసర పరిస్థితులలో రక్త దానం చేసి మానవత్వాన్ని చాటు కున్నారు. ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే యువతికి గుండె వాల్స్ బ్లాక్ కావడంతో అత్యవసర పరిస్థి తులలోరక్తం అవసరం ఉండగా చొప్పదండి పట్టణానికి చెందిన ఉడుత గుణశేఖర్ స్పందించి ప్రతిమ హస్పిటల్ కు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆ యువకుడిని చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినవారు అవుతామని అన్నారు. నేటి యువత స్పందించి స్వచ్ఛందంగా ముందుకురావాలని కోరారు.

## శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో శ్రావణ్ సందడి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద శ్రావణమాస బోనలు నిర్వమించారు. ప్రతి సంవత్సరం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద శ్రావణమాసంలో పంటలు అధికంగా పండాలని,పిల్లాపాపలు చల్లగా ఉండాలని గ్రామ ప్రజలు శ్రావణ బోనాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో లాలపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జమ్మికుంటలో పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఆర్‌డివో

**- 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

**- హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

18 ఏండ్ల వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి సూచించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం, జమ్మికుంట మండలంలోని శాయంపేట, నాగంపేట గ్రామాలలో హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు చేసుకుని వారు వేరే ప్రాంతాలకు మారిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు దొర్లితే సవరణలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రజని రెడ్డి, గిర్ధావర్ సంతోష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- పెద్దపల్లిలో విజ్జన్న గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్న యువకులు**

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరిన ఓదెల, పోత్కపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఓదెల గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కాసారపు రాజు, చింతల పరుశురాం, పోతుగంటి వెంకటేష్, రెగుల మహేందర్, సూత్రాల మనోహార్, పిట్టల సంజయ్, నాగపురి మారుతి, నాగపురి రోహిత్, బుడిగే హరికృష్ణ, బుర్ర రమేష్, కోటగిరి ప్రశాంత్, పొన్నం రాము, బోగే అంజి, పల్కాపాటి అజయ్, రామ్‌నేని అనిల్, ములుకుంట్ల నరేష్, బూర వంశీ, నూతి రమేష్, వడ్లూరి బాలు, శ్రీమంతుల క్రాంతి, ఇందుర్తి రామచంద్రం, తెలంగాణ ఉద్యమకారులు ఎండి. ముస్తాఫ్, అడేపు రాజు, గంగుల నాగరాజు, బిరం తిరుపతి, నంది రవి, గాదం రాకేష్, ఆకుల సది, ఆకుల శివ, రాచర్ల కుమారస్వామి, పిట్టల మధుకర్, బండారి శ్రావణ్, రెడ్డి రాజు, బండారి సతీష్, రెడ్డి సాయి కాంత్, బండారి కుమారస్వామి, రెడ్డి ఓదెలు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట్ల విజయ రమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగోళం అబ్బయ్య గౌడ్, అల్లా సుమన్ రెడ్డి, గోపతి సదయ్య, అంకం రమేష్, వంగ శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, పడల రాజు, చికట్ల మొండయ్య, రాగిడి రవీందర్ రెడ్డి, రంగు శంకర్ గౌడ్, తీర్ధాల వీరయ్య, చింతం స్వామి, నగపూరి రవి, తుమ్మల దామోదర్, భార్గవ వెంకన్న, నీర్ల శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్, మినుగు సంతోష్, గడిగొప్పుల సంతోష్, పిట్టల నర్సింగం, రాకేష్, సునీల్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ గా ఎంపికైన పేదింటి బిడ్డ సౌజన్యను ఘనంగా సత్కరించిన ఎస్ఐ జన్ను ఆరోగ్యం

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కెపల్లి గ్రామానికి చెందిన బోయిని సౌజన్య టిఎస్ ఎస్ఐ (సివిల్) గా ఎంపికైనందుకు సైదాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జన్ను ఆరోగ్యం సౌజన్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబంలో జన్మించిన సౌజన్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. తల్లి కూరగాయాలు అమ్ముతూ చదివించింది. కుటుంబ నేపథ్యం దృష్టిలో పెట్టుకుని పట్టుదలతో డిగ్రీ చదువుతునే 2020లో ఏఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై విధులు నిర్వహిస్తూ పట్టు వీడకుండా ఎస్ఐ కి ప్రిపేర్ అయ్యి రాజన్న సిరిసిల్ల జోన్ కి ఎంపికైనందుకు గర్వంగా ఉందన్నారు. యువత తనని ఆదర్శంగా తీసుకుని అధైర్య పడకుండా వైఫల్యాలకు కుంగిపోకుండా తమ లక్ష్యాన్ని చేరుకుని ప్రజలకు తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు విద్వాన్ రెడ్డి, సామాజిక సేవకులు గాదెపాక కుమార్ రాజా, గాదెపాక అశోక్, పొడిశెట్టి అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను పరిశీలించిన తహశీల్ధార్ యాకన్న

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను తహశీల్ధార్ యాకన్న సందర్శించారు. ఆదివారం కొలనూర్ లో ప్రభుత్వ పాఠశాలలో 143, 144, 145, 146 పోలింగ్ స్టేషన్ లను అలాగే గోపరపల్లి గ్రామపంచాయతీ వద్ద 148 పోలింగ్ బూత్ ను అదే విధంగా కనగర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో 150, 151, 152, 153 పోలింగ్ బూత్ లను పరిశీలించి వివిధ గ్రామాలలోని పోలింగ్ బూతుల బిఎల్ఓ లకు కొత్త ఓట్ల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని వారికి పలు సూచన చేశారు.

# హరిపురంలో రెండు లక్షల జడ్‌పిటిసి నిధులతో బోర్‌వెల్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో జడ్‌పిటిసి గంట రాములు యాదవ్ జడ్‌పి నిధుల నుండి రెండు లక్షల రూపాయలను గ్రామంలోని వాటర్ ప్లాంట్ కోసం కేటాయించడంతో ఆ బోర్ వెల్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎడవెల్లి విజయపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గ్యారవేని నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధికి తోడ్పడిన జడ్‌పిటిసి గంట రాముల యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట రాజయ్య, చింతిరెడ్డి కొండల్ రెడ్డి, తుమ్మల లక్ష్మయ్య, కాసారపు చిన్న ఐలయ్య, గ్యారవేణి సాయిలు, గాజుల శివ శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ డిక్లరేషన్ ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేసిన పూదరి రేణుక శివ కుమార్ గౌడ

జమ్మికుంట, ప్రభాత వార్త:



చేవెళ్ళ సభలో దళితులు, గిరిజనులను ఆదుకోవడానికి ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ (ఏఐసిసి) జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున కార్గే శనివారం చేవెళ్ళ సభలో 10 సూత్రాలతో కూడిన ఎస్‌సి డిక్లరేషన్ చేసి వెనుకబడిన కులాలను, వాటి ఉప కులాలను కూడా దృష్టిలో ఉంచుకుని దళితులు, గిరిజనులకు మేలు చేసే విధంగా రూపొందించిన కార్యాచరణకు ఎస్‌సి, ఎస్‌టి, ఉపకులాల తరపున ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున కార్గేకు ఈ రూపకల్పన చేసి అన్ని విధాల దళితులకు, గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాలకు అన్నగా, అండగా నిలుస్తూ వస్తున్న జాతీయ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కి తెలంగాణలో ఈ డిక్లరేషన్ తేవడానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు ఎనుమల రేవంత్ రెడ్డికి వారు హార్ధిక హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మల్యాలలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన బైక్ ర్యాలీ

మల్యాల, ప్రభాత వార్త:



ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆదివారం మల్యాల మండల బిజెపి శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగడి బజార్ వద్ద బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే ముత్తుముదు కు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గుండేటి లావణ్యలు స్వాగతం పలకగా జెండా ఎగరవేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, నాయకులు బొట్ల ప్రసాద్, గుండేటి గంగారం, రుత కిషన్, రాజశేఖర్, నిఖిల్, మల్లేష్ యాదవ్, గవాస్కర్, జనగాం రాములు, సందీప్, కుక్కల మధు, శశిధర్ రెడ్డి, చక్రం కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన గడ్డె శ్రీనివాస్, చిలువేరు మమత లు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా రెండు రోజుల క్రితం మంజూరు చెక్కులు రాగా ఆదివారం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి వారికి అందజేశారు.

# ఓటు హక్కుతో రాజ్యాధికారం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఓటు హక్కుతోనే రాజ్యాధికారం సాదించవచ్చని మల్లాపూర్ తహసీల్దార్ లకవత్ వీర్‌సింగ్ నాయక్ తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమంను తహసీల్దార్ పరిశీలించారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ 18సం.లు నిండిన ప్రతి ఒక్క యువతి యువకుడు ఖచ్చితంగాతమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గిఉండాలని అంతే బాధ్యతగా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలని తెలిపారు. అక్టోబర్ వరకు 18సం.లు నిండే వారు నూతన ఓటరు నమోదు కావాలని ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మహిపాల్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల బీఆర్ఎస్‌లో అసమ్మతి స్వరం

**- అభ్యర్థిని మార్చకపోతే ఓటమి తప్పదంటున్న మాజీ ఎమ్మెల్యే**

**- అనుచరులతో గడ్డం అరవింద రెడ్డి ఆత్మీయ సమ్మేళనం**




మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో మంచిర్యాల బిఆర్ఎస్ అసమ్మతి స్వరం వినిపిస్తోంది. మంచిర్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు మరోసారి అశకాశం కల్పించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అరవింద రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు,అనుచరులు, పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అరవింద రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు పరిష్క రించడంలో దివాకర్ రావు విఫలమయ్యారని, ప్రజలు, కార్యకర్తలు మార్పు కోరుకుంటున్నారని, అభ్యర్థిని మార్చకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని, టికెట్ కేటాయింపు పై పునరాలలోచన చేయాలన్నారు. త్వరలో కేటీఆర్, హరీష్ రావు వీలైతే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి మంచిర్యాల అభ్యర్థిని మార్చాలని కోరుతామన్నారు. మంచిర్యాలలో దొరల పెత్తనం మొదలైందని, ప్రతీసారి ఒకే సామాజికవర్గానికి టికెట్ కేటాయి స్తున్నారని, మంచిర్యాల నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న బిసి సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలన్నారు. అభ్యర్థిని మార్చక పోతే తామే బిసి సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని మంచిర్యాల నియోజక వర్గంలో గెలిపించు కుంటామని బీఆర్ఎస్ అది . ష్టానాన్ని హెచ్చరించారు. మంచిర్యాల నియోజ కవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయగలిగే నాయకుడిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమ కారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అరవింద రెడ్డికి తమ మద్దతు తెలిపారు. ఏది ఏమై నప్పటికి మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చి, బిసి సామా జికవర్గానికి చెందిన నాయ కుడికి టికెట్ కేటా యించాలనే వాదన పెద్ద ఎత్తున వినిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద రెడ్డి మద్దతుతోనే నడిపెల్లి దివాకర్ రావు మూడవ సారి ఎమ్మెల్యే గెలుపొందారని, మంచిర్యాల అభ్యర్థి మార్పు అంశంపై కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అని పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు.



## అన్నబావు సాటే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్, ప్రభాతవార్త :



భైంసా మండలంలోని వాలేగాం గ్రామంలో ఆదివారం సాహిత్య సామ్రాట్ అన్నబావు సాటే 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అన్నబావు సాటే రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లడుతూ అన్నబావు సాటే అణగారిన, పీడిత, రైతులు, కర్షకుల సమస్యలను తన రచనల ద్వారా తెలియజేశారని అన్నారు. దళితుల అభివృద్ధికోసం ఎంతో కృషిచేశారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఆయన అడుగు జాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతన్న, ఎంపిటిసి మాణిక్‌రావు, మాజీ ఎంపిటిసి సురేష్, అన్నబావు సాటే సంఘం అధ్యక్షులు కత్తిబాబు, గంగాధర్, పోశెట్టి, సాయినాథ్, శంకర్, విడిసి అధ్యక్షులు వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమతా సొసైటి ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్లకు ఆత్మీయ సన్మానం

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



సమతాసొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉపాధ్యాయులు రౌతు శుభాకర్ కిరణ్ బీబి దంపతుల కుమార్తె రౌతు హిమని, ల్యాబ్ టెక్నీషియన్ డోంగ్రి మల్లయ్య నిర్మల దంపతుల కుమారుడు డోంగ్రి నేహిత్, డిగ్రీ కళాశాల లెక్చరర్ ముంజం రాజేశ్వర్ సరోజ దంపతుల కుమారుడు నీల్ ఆర్మన్‌లు ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో వివిధ కళాశాలల్లో సీటు సాధించిన సందర్బంగా వారికి ఆత్మయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సమతా సొసైటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన వైద్య వృత్తిలో స్థిరపడి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సొసైటి అధ్యక్షులు దుర్గం మోహన్, ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్, సభ్యులు దుర్గం జనార్ధన్, తిరుపతి, విస్తారు, గజానన్, జయదేవ్ అబ్రహం, రాంచందర్, భగవాన్, దేవాజి, రవికుమార్, సదాశివ్, కేశవ్, కౌన్సిలర్ డోంగ్రి సునిల్, మహిళా సభ్యులు సుమిత్ర బాయి, సంధ్య, సుజాత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాదన మండలంలోని చిరకుంట గ్రామంలో డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌కు సంబంధించిన గోడ ప్రతులను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై జరిగే ప్రమాదాల నుండి అత్యవర సేవలు పొందడానికి డాడీస్ రోడ్డ వాహన యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. డీడీస్ రోడ్ డెకల్ వెహికల్ సేఫ్టి క్యూ ఆర్ కేవలం 599 జీవితకాలం వాలిడిటి పొందవచ్చన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే యాప్ స్కాన్‌చ ఏస్తే కుటుంబ సభ్యులకు సమాచారం వెళ్లిపోతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ సంస్థ ఆసిఫాబాద్ నిర్వాహకులు మడావి సతీష్, డిస్టిబ్యూటర్స్ లక్ష్మణ్, నగేష్, వెంకటేష్, కాంతారావు పాల్గొన్నారు.



## మూడవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మూడవ నమూనా టెట్ పరీక్షకు విశేష స్పందన వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ముందుగా టెట్ నమూనా పరీక్ష పత్రాలను ట్రస్ట్ నిర్వాహకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనేరుచారిబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెట్ నమూనా పరీక్షలు త్వరలో ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కొలువులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరుచారిటబుల్ ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

**... సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసే పలువురు పార్టీలో చేరుతున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బెజ్జూర్ మండలంలోని నాగంపేట, కన్నెపల్లి గ్రామాలకు చెందిన బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీ కండులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసిఆర్ పాలన అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎళ్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, ధర్ని రాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేందుకు కృషిచేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేసేందుకు కృషిచేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సీపీఎస్ విధానం రద్దు చేసీ ఓపీఎస్ విధానాన్ని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకునే విధంగా కృషిచేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక శ్రావన్, ముదిమడుగుల తిరుపతి, రాంశెట్టి శంకర్, గాజుల శ్యాంసుందర్, పూర్ణచందర్,కందుకూరి అనిల్‌కుమార్, పడాల పుష్పలత, ఉద్యోగ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.